నిందితుడి నుంచి వివరాలు తెలుసుకుంటున్న మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి

## దళితబంధు వాహనాలను లీజుకు తీసుకుని దగా

**యజమానులకు తెలియకుండా విక్రయించి సొమ్ముచేసుకున్న వ్యక్తి..**

**నిందితుడిని అరెస్టు చేసిన సూరారం పోలీసులు**

దుండిగల్, మే 27: దళితబంధు వాహనాలను లీజుకు తీసుకున్న ఓ డ్రైవర్.. యజమానులకు తెలియకుండా ఆ వాహనాలను విక్రయించి సొమ్ముచేసుకున్నాడు. నెలనెలా చెల్లించాల్సిన లీజు డబ్బులు చెల్లించకపోవడంతో పాటు అతడు కనిపించకుండా పోయాడు. అనుమానించిన యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో తీగలాగితే డొంక కదిలింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తే.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందిడిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నిందితుడు విక్రయించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం సూరారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ ఏసీపీ బి.శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆకుల వెంకటేశం వివరాలను వెల్లడించారు. మెదక్ జిల్లాకు చెందిన కనిగిరి శ్యాం (33) డ్రైవర్. గాజులరామారం డివిజన్ పరిధిలోని లాల్‌సాబ్‌గూడకు చెందిన మద్దెల కృష్ణ కూతురు మీనాను పెండ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లిలో ఉంటున్నాడు. కాగా, లాల్‌సాబ్‌గూడకు చెందిన భిక్షపతి, మద్దెల యాదగిరి, దాసరి పోచమ్మ, బొడ్డు రమేశ్‌కు గత ప్రభుత్వం దళితబంధు పథకం క్రింద గూడ్స్ వెహికల్స్‌ను అందజేసింది. వీటిపై కన్నేసిన శ్యాం.. లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ నెలకు రూ.13,000ల చొప్పున చెల్లిస్తానని లీజుకు తీసుకున్నాడు. అప్పటికే గ్రామానికి చెందిన యువతిని పెండ్లి చేసుకోవడంతో వాహన యజమానులు అతడి మాటలను సులభంగా నమ్మి, తమ వాహనాలను లీజుకు ఇచ్చారు. ఆరు నెలల పాటు నెలనెలా అద్దె (లీజు) డబ్బులు చెల్లించిన శ్యాం.. ఆ తర్వాత డబ్బులు ఇవ్వడం మానేశాడు. కొద్ది రోజుల నుంచి కనిపించకుండా పోయాడు. వాహనాలు సైతం కనిపించకపోవడంతో యజమానుల్లో ఆందోళన మొదలైంది. దీంతో వాహనం యజమాని భిక్షపతి సూరారం పోలీస్ స్టేషన్‌లో ఇటీవల ఫిర్యాదు చేశాడు. కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కనిగిరి శ్యాంను అదుపులోకి తీసుకుని విచారించగా.. సదరు వాహనాలను యజమానులకు తెలియకుండా ఇతరులకు విక్రయించినట్లు తేలింది. ఆ వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్యాం విక్రయించిన వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ఆ వాహనాలను కొనుగోలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేశారు.

## బిర్యానీ తినడానికి వెళ్తూ..

**బావ, బావమరిది దుర్మరణం**

కవాడిగూడ, మే 27 : బిర్యానీ తినడానికి బావ, బావమరిది, మరో స్నేహితుడు కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వేగంగా వచ్చిన మినీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బావ, బావమరిది మృతిచెందగా, స్నేహితుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ రాజు కథనం ప్రకారం.. గుంటూరు జిల్లాకు చెందిన యజ్ఞనారాయణ (25) పద్మరావునగర్ గంగపుత్ర కాలనీలో ఉంటూ, ఐఎఫ్‌బీ వాషింగ్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. అతడి బావమరిది గుంటూరుకు చెందిన సాయి పవన్(32) కెమెరామెన్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల కుటుంబ సభ్యులతో బావ యజ్ఞనారాయణ ఇంటికి వచ్చాడు. ఆదివారం అర్ధరాత్రి నారాయణ, సాయిపవన్, గంగపుత్ర కాలనీలోనే నివాసముంటున్న అతడి స్నేహితుడు సుబ్రహ్మణ్యం కలిసి బిర్యానీ తినేందుకు బైక్‌పై బయలుదేరి.. మొదట ముషీరాబాద్‌కు వెళ్లారు. అక్కడ బిర్యానీ హోటల్స్ మూసివేయడంతో ముషీరాబాద్ చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న హోటల్ వద్దకు ముగ్గురు కలిసి ఒకే వాహనంపై బయలుదేరారు. కవాడిగూడ హోటల్ మారియేట్ చౌరస్తా వరకు రాగానే.. అదే సమయంలో లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి వేగంగా వస్తున్న మినీ బస్సు సిగ్నల్‌ను కూడా లెక్క చేయకుండా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.

ఈ ఘటనలో బావ యజ్ఞనారాయణ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందగా, బావమరిది సాయి పవన్ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్ డ్రైవర్ పారిపోయాడు. స్నేహితుడు సుబ్రహ్మణ్యంకు స్వల్పగాయాలయ్యాయి. సుబ్రహ్మణ్యం గాంధీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్‌ఐ నయీం ఖాన్ ఘటనా స్థలానికి చేరుకొని నారాయణ మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. సిగ్నల్ పడ్డా పట్టించుకోకుండా బస్సు డ్రైవర్ దూసుకురావడం వల్లే ఈ ప్రమాదం జరిగి నారాయణ, సాయిపవన్ మృతి చెందారని పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, బస్సును సీజ్ చేశారు. బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.

## అర్ధరాత్రి స్నాచింగ్‌లు..

**సెల్‌ఫోన్లు లాక్కుని పరారైన దొంగలు**

**మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

వెంగళరావునగర్,మే 27: అమీర్‌పేటలో స్నాచర్లు హల్‌చల్ చేస్తున్నారు. ఒకేరోజు రెండు స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. చింతల్‌లోని గణేశ్‌నగర్‌కు చెందిన స్విగ్గి ఫుడ్ డెలివరీ బాయ్ ఓం శ్రీరామ్ ఆదివారం రాత్రి 1.30 గంటల సమయంలో అమీర్‌పేట మైత్రీవనం వద్దకు వచ్చాడు. గుంటూరు నుంచి వస్తున్న అతడి భార్య ప్రయాణిస్తున్న బస్సు కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలో అతడు భార్యతో ఫోన్‌లో మాట్లాడుతుండగా.. అదే సమయంలో బైక్‌పై వచ్చిన ముగ్గురు దొంగలు శ్రీరామ్ చేతిలో ఉన్న ఫోన్ లాక్కుని ఎస్‌ఆర్ నగర్ వైపు పారిపోయారు.

**పికప్ చేసుకోవడానికి వెళ్తే..**

భద్రాచలం నుంచి బస్సులో వస్తున్న స్నేహితురాలును పికప్ చేసుకునేందుకు వెళ్లిన యువకుడి సెల్‌ఫోన్‌ను దొంగలు లాక్కుని ఉడాయించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. అమీర్‌పేట బాలాజీ అపార్ట్‌మెంట్‌లో నివాసముండే వి.దుర్గారావు సోమవారం రాత్రి తెల్లవారుజాము 4 గంటల సమయంలో భద్రాచలం నుంచి బస్సులో వస్తున్న స్నేహితురాలును పికప్ చేసుకునేందుకు అమీర్‌పేట మైత్రీవనం బస్టాప్ వద్దకు వచ్చాడు. ఆ సమయంలో స్కూటీపై వచ్చిన ఇద్దరు దొంగలు అక్కడ వేచి ఉన్న దుర్గారావు చేతిలోని సెల్‌ఫోన్‌ను లాక్కుని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## యువతిని వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

శేరిలింగంపల్లి, మే 27: పోర్న్ వెబ్‌సైట్‌లలో ఫొటోలు పెట్టడంతో పాటు వాట్సాప్‌లో అసభ్య మెసేజ్‌లు పెడుతూ ఓ ఐటీ ఉద్యోగిని వేధిస్తున్న నిందితుడిని ముంబై నగరంలో అరెస్టు చేసినట్లు మాదాపూర్ డీసీపీ వినీత్‌కుమార్ తెలిపారు. డీసీపీ కథనం ప్రకారం.. ఈస్ట్ ముంబై నివాసి అభిషేక్ మోహన్ కీర్తికర్(42) ఓ సంస్థలో మార్కెటింగ్ విభాగంలో పనిచేస్తున్నాడు. అదే ప్రాంతంలో ఉన్న ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగినితో అతడికి పరిచయం ఏర్పడింది. దీంతో ఆ యువతిని ప్రేమిస్తున్నానని ప్రపోజ్ చేశాడు. ఆ యువతి అతడి ప్రేమను తిరస్కరించడంతో ఆమెను వేధించడం ప్రారంభించాడు. వాట్సాప్‌లో అసభ్యంగా మెసేజ్‌లు పంపుతూ, పోర్న్ వెబ్‌సైట్‌లలో ఆమె ఫొటోలు, ఫోన్ నంబర్లు పెట్టి వేధించసాగాడు. ముంబై నుంచి వచ్చిన ఆమె.. కొద్ది నెలలుగా హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్నది. అయినప్పటికీ అభిషేక్ కీర్తికర్ ఆమెను వేధించడం మానలేదు. నిత్యం ఆమెకు వేర్వేరు ఫోన్ల నుంచి కాల్ చేసి హింసిస్తున్నాడు. దీంతో ఆమె తీవ్ర మనోవేదనకు గురై గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడు అభిషేక్ కీర్తికర్‌ను ముంబైలో అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. సోమవారం కుకట్‌పల్లి కోర్టులో హాజరుపరిచారు. ఇదే తరహాలో చాలా మంది యువతులను నిందితుడు వేధింపులకు గురిచేసినట్టు పోలీసులు పేర్కొన్నారు.

## మంత్రుల క్వార్టర్స్‌లో దొంగలు

**నిర్మాణ సామగ్రి తస్కరణ**

బంజారాహిల్స్,మే 27: అత్యంత పటిష్టమైన భద్రత ఉండే మంత్రుల నివాసాల సముదాయాల్లో నిర్మాణ సామగ్రి చోరీకి గురైంది. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఇటీవల ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టారు. పనులు పూర్తయిన తర్వాత కొంత స్టీల్, డోర్స్, కిటికీలు అక్కడే భద్రపర్చారు. అయితే, ఈ నెల 26న సైట్ వద్దకు వచ్చి చూడగా.. అక్కడ ఉంచిన నిర్మాణ సామగ్రి మాయమైంది. దీంతో అన్ని ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఆర్ అండ్ బీ శాఖలో ఏఈగా పనిచేస్తున్న కిషన్ సోమవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐపీసీ 379 సెక్షన్ కింద కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు విచారణ చేపట్టారు. హై సెక్యూరిటీ జోన్‌గా పరిగణించే మంత్రుల నివాస ప్రాంగణంలో నిర్మాణ సామగ్రి చోరీ అయిన విషయం బయటకు పొక్కితే పరువు పోతుందని భావించిన పోలీసులు రహస్యంగా విచారణ చేస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఈస్ట్ జోన్ డీసీపీ గిరిధర్

## వ్యక్తిని బెదిరించి సెల్‌ఫోన్, డబ్బులు లాక్కున్న దుండగుల అరెస్టు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 27: బెదిరించి సెల్‌ఫోన్, డబ్బులు లాక్కున్న దుండగులను లాలాగూడ పోలీసులు అరెస్టు చేశారు. లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ రావుల గిరిధర్ కేసు వివరాలను వెల్లడించారు. నార్త్ లాలాగూడలోని జామియా మసీదు ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ ఆసిఫ్ రెహ్మాన్ (31) అలియాస్ టైగర్ ఆటోడ్రైవర్. తన ఇంటి సమీపంలో నివాసముండే తాడూరి కృష్ణతో అతడికి పాత గొడవలు ఉన్నాయి. ఈ గొడవలు మనసులో పెట్టుకున్న టైగర్.. ఈ నెల 24న కృష్ణపై కత్తితో దాడి చేయగా, అతడి మెడపై గాయమైంది. ఆ తర్వాత అక్కడి నుంచి టైగర్‌తో పాటు అతడి స్నేహితులైన సొహెల్ షేక్ చాంద్ (19), మరో బాలుడితో కలిసి రెండు ద్విచక్ర వాహనాలపై పరారయ్యారు. ఈ క్రమంలో లాలాగూడలోని రైల్వే క్వార్టర్స్ ప్రాంతంలో మహ్మద్ అఫ్రోజ్‌కు కత్తి చూపిస్తూ బెదిరించి, అతడి నుంచి రూ. 70, సెల్‌ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. దీంతో బాధితుడు లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. సోమవారం నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఒక ఫోల్డెడ్ కత్తి, ద్విచక్రవాహనాలు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. బాలుడిని జువెనైల్ హోమ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రమేశ్ గౌడ్, ఎస్సైలు నాగరాజు యాదవ్, షాహీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై అక్రమ పార్కింగ్

**జూబ్లీహిల్స్‌లో రెండు పబ్స్‌పై కేసులు**

బంజారాహిల్స్,మే 27: రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా కార్లను పార్క్ చేయిస్తున్న రెండు పబ్స్ నిర్వాహకులపై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 36లోని జెనా పబ్, 36 డౌన్‌టౌన్ పబ్స్ వద్ద సరైన పార్కింగ్ సదుపాయాన్ని కల్పించకపోవడంతో అక్కడికి వచ్చే కస్టమర్లు తమ కార్లను రోడ్ల పక్కనే పార్క్ చేస్తున్నారు. దీంతో రోడ్డుపై వెళ్తున్న ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ సమస్యపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఆదివారం రాత్రి జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఎస్‌ఐ కె.నర్సింహారావు తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. అడ్డదిడ్డంగా కార్లను పార్క్ చేస్తుండటంతో అత్యంత రద్దీ రోడ్డుపై వాహనాల్లో వెళ్తున్న వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్న విషయాన్ని గుర్తించారు. రెండు పబ్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఐపీసీ 341, 290తో పాటు సీపీ యాక్ట్ కింద వేర్వేరుగా కేసులు నమోదు చేశారు.

## ఖైదీలకు ఆరోగ్యశ్రీ వర్తించేలా చర్యలు

**చంచల్‌గూడ జైలును పరిశీలించిన కార్యదర్శి అరుణకుమారి**

నాంపల్లి కోర్టులు: నాంపల్లి కోర్టుల న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అరుణకుమారి సోమవారం చంచల్‌గూడ జైలును ఆకస్మికంగా సందర్శించారు. జైలులో ఉంటున్న ఖైదీలను పరామర్శించి, వారికి అందుతున్న ఆహారం, ఆసుపత్రి వసతుల గురించి నేరుగా పరిశీలించారు. వంటగది, వంటకు వినియోగిస్తున్న సామగ్రిని సైతం పరిశీలించారు. ఖైదీల సమస్యల గురించి ఆమె వారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఆరోగ్యశ్రీ వర్తించేందుకు చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్ పుష్పగుచ్ఛాన్ని అందించి, ఆమెను ఆహ్వానించారు. అనంతరం జైలు వసతుల గురించి ఆయన వివరించారు. 150 ఏండ్లనాటి జైలు భవనంలో కొత్త నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. 1900 మంది ఖైదీలు ఉండేందుకు కావాల్సిన భవనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న ఖైదీలకు అన్ని సౌకర్యాలను అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. డ్రగ్ కేసులు, సైబర్ క్రైం కింద చీటింగ్, పోక్సో, దొంగతనం కేసులకు సంబంధించిన ఖైదీలు అధికంగా ఉన్నారని అన్నారు. ప్రత్యేక బ్యారెక్‌లో ఉన్న భానుకిరణ్‌తో పాటు ఇతర ఖైదీల సమస్యల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక బ్యారక్‌లో ఉన్న ఖైదీలు చదివేందుకు పుస్తకాలు, టీవీని ఏర్పాటు చేయించాలని అధికారులకు అరుణకుమారి తెలిపారు. మంచి ప్రవర్తనను అలవాటు చేసుకుని జైలు నుంచి బయటకెళ్లి సమాజంలో జీవించాలని, మరోసారి జైలుకు రావొద్దని ఖైదీలకు ఆమె నచ్చజెప్పారు. ఆమె వెంట లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.అనంతరఘు, సిబ్బంది సదాశివ తదితరులు పాల్గొన్నారు.

**ఖైదీల వినూత్న ప్రవర్తనలు..**

బెయిల్ రాలేదన్న కోపంతో గోడలకు తల బాదుకోవడం, చేతులను కోసుకుంటారని జైలు సూపరింటెండెంట్ తెలిపారు. గంజాయి, ఇనుప మొలలను మింగి కడుపు నొప్పితో నిరసన వ్యక్తం చేస్తుంటారని చెప్పారు. గంజాయి మత్తుకు అలవాటు పడి ఆరోగ్యం పాడైన వారిపై కేసులు నమోదు కావడంతో జైలుకు వస్తారని, వారికి ప్రత్యేక చికిత్స అందిస్తామన్నారు. ఖైదీలను ఎలాంటి ఒత్తిడికి గురి చేయకుండా అన్ని విషయాల్లో సహాయ సహకారాన్ని అందిస్తున్నామన్నారు. అయినప్పటికీ ఆరోపణలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. 255 సీసీ కెమెరాల నిఘా నీడలో జైలులో ఉన్న ఖైదీలను పర్యవేక్షిస్తుంటామన్నారు. 15 మంది ఖైదీలకు శస్త్ర చికిత్సలందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా గుండె, కిడ్నీలకు సంబంధించిన ఆపరేషన్లను పూర్తి చేయించినట్లు సూపరింటెండెంట్ తెలిపారు.

## ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి సీపీ తరుణ్‌జోషి

సిటీబ్యూరో, మే 27 (నమస్తే తెలంగాణ): ఘట్‌కేసర్‌లోని హోలీ మేరీ కాలేజీలో ఏర్పాటు చేసిన లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని సోమవారం రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి, మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పొత్రు సందర్శించారు. వచ్చే నెల 4న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. మల్కాజిగిరి డీసీపీ పద్మజ కూడా అధికారులతో ఉన్నారు.

## లోన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే..

బంజారాహిల్స్, మే 27: లోన్‌యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న నిమిషాల వ్యవధిలోనే ఖాతాలోంచి డబ్బులు మాయమయ్యాయి. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేట సమీపంలోని వినాయకనగర్ కాలనీలో నివాసముంటున్న ముడావత్ జయరామ్ నాయక్ మార్బుల్ పాలిషింగ్ వర్క్ చేస్తుంటాడు. ఇటీవల అతడి ఫోన్‌పే యాప్‌లో 'బడ్జీ లోన్' అనే లింక్ కనిపించింది. ఆ లింక్‌ను ఓపెన్ చేయగా.. లోన్ కావాలంటే వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. దీంతో పేరు.. పాన్ కార్డు నంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలను నమోదు చేశారు. కాసేపట్లోనే కేవైసీ వివరాలు కూడా అడగడంతో వాటిని కూడా నమోదు చేశారు. మరో 15 నిమిషాల్లోనే జయరామ్ నాయక్‌కు చెందిన కరూర్ వైశ్యా బ్యాంక్ ఖాతా నుంచి ఫోన్‌పే ద్వారా పలు దఫాలుగా మొత్తం రూ.82 వేలు సైబర్ నేరగాళ్లు కాజేశారు. దీంతో షాక్‌కు గురైన జయరామ్ ఈ విషయాన్ని బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సైబర్ నేరగాళ్లు డబ్బులు కాజేశారని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని బ్యాంకు అధికారులు సూచించారు. ఈ మేరకు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## బీదర్‌లో బిల్డర్ మధు హత్య

**వెంట వెళ్లిన ముగ్గురిపైనే అనుమానాలు**

బిల్డర్ మధు

కుత్బుల్లాపూర్, మే 27: కుత్బుల్లాపూర్ నివాసి, ప్రముఖ బిల్డర్ కుప్పాల మధు(48) ఈ నెల 24న బీదర్‌లో హత్యకు గురయ్యాడు. కారు నంబర్ ఆధారంగా బీదర్ పోలీసులు గుర్తించి జీడిమెట్ల పోలీసులకు సమాచారమిచ్చారు. స్థానిక పోలీసుల సహాయంతో మృతుడి కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని తీసుకొచ్చారు. కుత్బుల్లాపూర్‌లోని పద్మానగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. ఈ ఘటనపై స్థానికంగా అనేక రకాలుగా చర్చ జరుగుతోంది. అతడి వెంట బీదర్‌కు వెళ్లిన ముగ్గురు కనిపించడంలేదని, వారు చిక్కితేనే వివరాలు బయటకు వస్తాయని స్థానికులు చెబుతున్నారు.

**బెట్టింగ్ డబ్బుల పంపకంలో తేడాలొచ్చాయా?**

స్థానికుల కథనం ప్రకారం.. కొంతకాలంగా మధు భవనాలు నిర్మిస్తూనే, మరో వైపు వడ్డీలకు డబ్బులిస్తున్నట్టు తెలిసింది. దీనికి తోడు అప్పుడప్పుడు బెట్టింగ్‌లు, పలు రకాల గేమింగ్‌లపై కూడా బెట్టింగ్‌లకు పాల్పడ్డాడు. ఎప్పుడు అతడు తన ఒంటిపై దాదాపు రూ.10 లక్షల విలువజేసే బంగారు ఆభరణాలు ధరించి ఉంటాడు. మధు వెంట నిత్యం రేణుకాప్రసాద్, నిఖిత్, పి. గోపి ఉంటారు. కర్ణాటక ప్రాంతానికి చెందిన రేణుకాప్రసాద్ కుత్బుల్లాపూర్‌లోని కల్పన సొసైటీలో నివాసముంటున్నాడు. రేణుకాప్రసాద్ ద్వారా కర్ణాటక, బీదర్ పరిసరాల్లో జరిగే ఘటనలు, ఇతర వ్యవహారాలపై మధు చర్చించే వాడని తెలిసింది. ఈ క్రమంలోనే శుక్రవారం ఈ ముగ్గురితో కలిసి మధు రూ.5 లక్షల నగదు తీసుకొని బీదర్‌కు వెళ్లాడు. అయితే, అందరు కలిసి అక్కడికి వెళ్లిన తర్వాత బెట్టింగ్‌లపై వివాదం..? లేదా ఇతర వ్యాపార వ్యవహారంపై గొడవలు జరిగి ఉంటాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. మధు హత్య అనంతరం అతడి వెంట వెళ్లిన ముగ్గురు పరారీలో ఉండటంతో అనేక ప్రశ్నలకు తావిస్తోంది.

**ఆ ముగ్గురు జులాయిలే..?**

మధుతో ఉండే ముగ్గురు రేణుకాప్రసాద్, నిఖిత్, గోపి జులాయిగా తిరుగుతారని, వారికి చెడు అలవాట్లు కూడా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. మధు వద్ద ఉన్న రూ.5 లక్షల నగదుతో పాటు అతడి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాల కోసమే ఈ దారుణానికి ఒడిగట్టారా.. అనే అనుమానాన్ని కూడా స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. పథకం ప్రకారమే ఈ హత్య జరిగి ఉంటుందని చర్చించుకుంటున్నారు. ఈ హత్య కేసు దర్యాప్తును బీదర్ జిల్లా మన్నాకెల్లి పోలీసులు చేస్తున్నారు. మధుతో వెళ్లిన ముగ్గురు వ్యక్తులు చిక్కితేనే అసలు నిజాలు బయటపడే అవకాశం ఉంది.

**శోకసంద్రంలో కుటుంబం..**

కుత్బుల్లాపూర్ పద్మానగర్ ఫేస్-1లో నివాసముంటున్న మధు కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు స్థానికంగా మధుకు మంచి పలుకుబడి కూడా ఉంది. అతడి హత్యతో స్థానికులు, మిత్రులు తీవ్ర ద్రిగ్భాంతిని వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇటీవల పెద్ద కూతురు పెండ్లి చేసేందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. మధు హత్యతో కుటుంబంతో పాటు స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PEST CONTROL**



★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

**OLD AGE HOME**



★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

**TOURS & TRAVELS**



★మహాదేవ టూర్స్: 07/07 - అమరనాథ్ + నవదేవి యాత్ర; ★20/09 - చార్‌ధామ్ యాత్ర; ★కార్తీకం 06/11 - కాశీ యాత్ర @ 9908844377. NT-334106

**INSURANCE ADVISOR**

★Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054. NT-334107

**PLOT FOR SALE**



★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★6,50,000/- రూ.లకే 242 చ.గ।। 2 గుంటల ఫామ్ ల్యాండ్. పండ్లవెట్లు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం. 5 సం।। Maintenance Free. యాదాద్రి టెంపుల్ @ ఆలేరు టౌన్. 9010155585, 9912155585. NT-327644

★కే।। 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

**రెసిడెన్షియల్ ప్లాట్లు**

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

**LAND FOR SALE**

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ